# పిక్నిక్

ప్రకృతి ఒక్కొక్క ప్రదేశంలో ఒక్కో అందాన్ని సంతరించుకొని ఉంటుంది. ఆ అందానికి మకరందం తోడైతే ఆ వాతావరణం మరింత అహ్లాదకరంగా మారుతుంది.

చుట్టూ నీరు. మధ్యలో దుర్గం. అదొక ద్వీపం. ప్రకృతి సౌందర్యాల సహజ స్వరూపం. అందమైన అమ్మాయి ఒడిలో ఉండే హాయి, ఆ ద్వీపం ఒడిలో ఉండే వెచ్చదనం ఆ రెండూ ఒకే చోట కలిస్తే అక్షణాల మరుపులేని మధురమైన అనుభూతులవుతాయి. అలాంటి అనుభూతి తన స్వంతమైంది విక్రమ్‌కు. అదొక కల! కాదు... అది సత్యం... ఇంకా డోలాయమానంగానే ఉంది అతని మానసిక స్థితి!

చల్లని పిల్ల తెమ్మెర వచ్చి అతణ్ణి తట్టి లేపింది.

అతని మనసు అజంగఢ్‌కు పరుగు దీసింది. నిన్న సాయంత్రం దాకా వాళ్ళు అక్కడే పిక్నిక్ పేరుతో గడిపి వచ్చారు.

మన్మథుని తూణీరంలాంటి ఆ సోగ కన్నుల చిన్నది... ఆ.. మంజుల ఆమే విక్రమ్ పట్టుపట్టి మరీ తీసుకు వెళ్ళింది.

"నీవు రాకపోతే ఇక జన్మలో నీతో మాట్లాడను" అని ఒక బాంబు పడేసింది. అదిరిపోయాడు విక్రమ్. అమ్మో! జీవితాంతం తిండి లేకుండా జీవించవచ్చు. కాని మంజులను చూడకుండా బ్రతకడం తన వల్ల కాని పని. అరగంట నుండీ బెట్టు చేస్తూ వచ్చిన విక్రమ్ అరనిముషంలో ఒప్పేసుకున్నాడు. అందువల్ల ఎంత లాభమో పిక్నిక్ పూర్తయ్యాక గానీ అర్థం కాలేదు.

ఉదయం పది గంటలకు అజంగఢ్ చేరుకుంది ఆ పిక్నిక్ బృందం. కో-ఎడ్యుకేషన్ కాలేజీ కావడంతో ఆడమగ కలిసికట్టుగా వచ్చారు. విక్రమ్ ఆ కాలేజి విద్యార్థి కాకపోయినా మంజుల లాక్కొచ్చింది. అయితే చాలా మంది విద్యార్థులకు విక్రమ్ పరిచయమే. గత సంవత్సరం అతడు కాలేజి విద్యార్థి సంఘం అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు మరి! మరొక ప్లస్ పాయింట్ కూడా ఉంది. అతడు ఒక సహజ గాయకుడు. సినిమా పాటలు, జానపద గేయాలు, లలిత గీతాలు చాలా చక్కగా పాడతాడు. మరి అలాంటి లక్షణాలున్న మగవాణ్ణి మంజుల లాంటి అందగత్తె ఎలా వదిలి పెడుతుంది?

విద్యార్థులంతా అజంగఢ్‌లో టూరిస్ట్ దిగే ముందు మంజుల ఒక అనౌన్స్‌మెంట్ చేసింది.

'మధ్యాహ్నం భోజనాలయ్యాక విక్రమ్ ప్రోగ్రాం ఉంటుంది' అంది. విద్యార్థులంతా పెద్దపెట్టున హుర్రా అంటూ అరిచి తమ సంతోషాన్ని ప్రకటించారు. అయితే ఆ పిక్నిక్‌లో స్పెషాలిటీ ఏమిటంటే వారితో పాటు ఏ లెక్చరర్ కూడా రాకపోవడమే! దానికో కారణముంది లెండి తరువాత తెలుస్తుంది.

★★★★★

భోజనాల తయారీలో కొందరు మునిగిపోయారు. దుర్గం చుట్టు పరుచుకున్న సరస్సులో ఈదడానికి మరికొందరు సమాయత్తమవుతున్నారు. మరి కొందరు దుర్గానికి వ్యతిరేక దిశలో ఉన్న రాతి కొండ ఎక్కడం ప్రారంభించారు. ఎవరికి వారు జట్లు జట్లుగా విడిపోయారు.

విక్రమ్ సరస్సులోని నీటిని, చుట్టూ ఉన్న ప్రకృతి అందాన్ని చూస్తూ భావ ప్రపంచపు అంచుల్లో విహార యాత్ర చేస్తున్నాడు ఒంటరిగా. అతని ఒంటరితనానికి తాను తోడై ఉంటానంటూ విక్రమ్‌ను వెదుక్కుంటూ వచ్చింది మంజుల.

"హాయ్ విక్కీ! ఒంటరితనాన్ని ప్రేమిస్తున్నావా?" అంటూ మీద పడేట్లుగా వచ్చి పక్కనే కూర్చుంది.

## చల్లా జయప్రద

"లేదు. ప్రకృతిని ఆస్వాదిస్తున్నాను!" తల తిప్పకుండానే జవాబిచ్చాడు విక్రమ్.


మంజుల విక్రమ్ కళ్ళ ముందు చిటికెలు వేసి,

"ఏమిటి పరధ్యానంగా ఉంటూ, పర భాషలో మాట్లాడుతూ, పరదేశివైపోతున్నావ్?" అంది.

"నీవు వాడిన పరదేశి అన్న పదం చాలా అందమైనది. నాకు చాలా ఇష్టం ఆ పదం అంటే!" ఆరాధనా భావంతో చూశాడు విక్రమ్ మంజును.

"అందమైన పదాలంటే ఇష్టమైన వాళ్ళు, ఆ పదాలను వాడినవారిని కూడా ఇష్టపడతారు!" అంది మంజుల

మంజుల మాటల్లోని అర్థం ఒక్క క్షణం



## ఈ వారం శృంగారకథ

తర్వాత అర్థమై విక్రమ్ మంజుల కళ్ళల్లోకి గుచ్చి గుచ్చి చూశాడు.

"అర్థమైందా?" గునగునగా అడిగింది మంజుల.

"అర్థమయినా ఈ వాతావరణం అనుకూలించదు కదా?"

"విక్రం! కేవలం నీ కోసమే ఈ పిక్నిక్‌ని ఏర్పాటు చేశాను తెలుసా? బావనికుంటకు రావడానికి ఎవరికీ ఇష్టం లేదు. కాని నేను ఒప్పించాను సాధించాను."

"బావని కుంట ఎక్కడుంది?" ఆశ్చర్యంగా అడిగాడు విక్రమ్.

"ఇదే! దీనికి మరో పేరు అజంగఢ్!"

"ఓహో అదా సంగతి?"

"ఆ సంగతి కాదు. నేను చెప్పే సంగతి విను. మన కోసం ఒక గది స్పెషల్‌గా ఎంగేజ్ చేశాను. అది ఒక్క పురుగుకైనా తెలియదు. వంటలు అయ్యేసరికి కనీసం రెండు గంటలు పడుతుంది.

సరస్సులో ఈదేవాళ్లు, రాతి కొండ ఎక్కిన వాళ్ళు కనీసం గంటన్నర వరకైనా తమ తమ పనుల్లో నిమగ్నమైపోయి ఉంటారు. మనం మన పనిలో నిమగ్నమైపోదాం!" నవ్వింది మంజుల.

విక్రం మాత్రం ఆశ్చర్యంగా చూశాడు మంజులను.

"మనకేం పని?"


"పద! చెబుతాను!"

విక్రమ్‌కు అర్థం అయ్యీ కాకుండా వుంది. హృదయ స్పందన పెరిగింది. రక్తం వేగంగా ప్రసారం కావడం ప్రారంభించింది.

"వద్దు! మంజులా, బాగుండదు!" నిరాకరించాడు విక్రమ్.

"బాగుండేట్లు నేను చేస్తాను కదా!" ఉత్సాహపరచింది మంజుల

"ఊహూ. వద్దు!" తల అడ్డంగా ఊపాడు



విక్రం.

"వస్తావా? రావా?" సూటిగా విక్రం కళ్ళల్లోకి చూసింది మంజుల. అదిరిపోయాడు విక్రం. అయినా భయాన్ని బయటికి ప్రదర్శించలేదు.

"బాంబు పేల్చమంటావా?" మంజుల పంజాబ్ మిలిటెంట్‌లా అల్టిమేటం ఇచ్చింది. అంతే! నెమ్మదిగా లేచాడు విక్రం. చుట్టూ చూశాడు. వంటల వాళ్ళు వంటల్లో, ఈదేవాళ్లు సరస్సులో మునిగి ఉన్నారు.

భయంతో గుండె కొట్టుకుంటుండగా గదిలోకి ప్రవేశించాడు విక్రమ్. అతని వెనకే మంజుల లోపలికి వచ్చి గడియ వేసింది. మరుక్షణం మంజుల విక్రమ్‌ను వాటేసుకుని మంచంవైపు లాక్కుపోయింది.

★★★★★

అమ్మాయిలు కూడా అందాలు చిమ్ముతూ సరస్సులోకి దిగడంతో అబ్బాయిలు మరింత హుశారెక్కిపోయారు. అమ్మాయిల ముందు తమ తమ ప్రతాపాలు ప్రదర్శిస్తున్నారు. అమ్మాయి అందాలు తడిసిన ఉడుపుల్లోంచి చూస్తూ ఒడ్డున కూర్చుని ఆస్వాదిస్తున్నారు కొందరు. కొందరైతే కావాలని నీళ్ళల్లో మునిగి సరిగ్గా అమ్మాయిలు ఉన్నచోట తేలుతున్నారు. అది చూసి అమ్మాయిలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. తమ అదృష్టాలకు అంతు లేకుండా పొంగి పోతున్నారు.

మరో వైపు వంటలు చేయడంలో నిమగ్నమైనవారు రకరకాల జోక్స్ వేస్తూ అమ్మాయిల్ని నవ్విస్తూ ఆనందపడిపోతున్నారు.

రాతి కొండ ఎక్కిన వాళ్ళు వాళ్ళ వాళ్ళ అవకాశాలను వెదుక్కుంటున్నారు.

★★★★★

మంజుల ఒడిలో ఉక్కిరిబిక్కిరి అవుతున్న విక్రమ్ రాను రాను ధైర్యంగా మారిపోయాడు. సహజంగా అందగత్తె అయిన మంజుల లేత గులాబీ పెదవుల్లోంచి జాలువారే మకరందాన్ని గ్రోలాడు. మత్తుగా, మందంగా ఉన్న మంజుల ఎత్తులను అందుకొని ఆబగా నోటిలో పట్టించాడు. నరాల్లో ఉద్రేకం పెరిగిన మంజుల మత్తుగా కళ్ళు మూసి విక్రమ్‌ని గట్టిగా తనకేసి హత్తుకొంది.

"మంజూ!" మత్తుగా పిలిచాడు విక్రం.

"ఊ" మరింత మత్తుగా పలికింది మంజుల.

"నిన్ను నాకు అర్పించుకోవడానికేనా నన్ను తీసుకు వచ్చింది?"

> **పుట్టిన రోజు**
>
> "ఒరే సోము గత బర్తడే రోజుకు నీకు ఎన్నేళ్ళు" అని అడిగాడు ఓ పెద్ద మనిషి.
>
> "రాము 14 సం:రాలు" అని బదులిచ్చాడు.
>
> "వచ్చే బర్తడేకి 15 సం: అన్నమాట."
>
> "రాము కాదు. 16 సం:లు" అని అన్నాడు.
>
> "ఎందుకు ఈ రోజు నా బర్తడే. ఇప్పుడు 15 సం.రాలు. వచ్చే ఏడాదికి 16 సం:లు" అని చెప్పాడు.
>
> — ఏ. సుధాకర్.

"ఎన్నాళ్ళ కృషో విక్రమ్ ఇది. ఈనాటికి నా ఆడతనం పురివిప్పింది. నాలో ఎన్నో నాళ్ళుగా చెలరేగుతున్న కోరికలు ముళ్ళలా గుచ్చుతుంటే ఆ బాధను నీ కోసమే భరించాను విక్రమ్. ఆ బాధను నీవే తీరుస్తావని అనుకున్నాను" ప్రేమ నిండిన స్వరంతో అంది మంజుల.

"మరి ఇన్నాళ్ళు ఆగావేం మంజూ?"

"స్త్రీత్వం, పురుషత్వంలో కలిసిపోయే ఈ మొదటి క్షణాలు ఎక్కడో ఇరుకు గదుల్లో, భయాల కౌగిలిలో గడపడం నాకిష్టంలేదు విక్రం."

"ఇంతటి జ్వాలను నీలోనే ఇముడ్చుకున్నావా?"

"ఏం చేయమంటావు విక్రం. హృదయంలో ప్రేమ అనే అగ్ని పర్వతం రగుల్కొంది.అది పొంగి లావా కార్చిచ్చులా వ్యాపిస్తే ఎప్పుడో నేను వేశ్యగా మారే దాన్ని. నీకోసమే ఈ కన్యాత్వాన్ని దాచుకున్నాను. ఎందరు నన్ను రెచ్చగొట్టినా సహించాను. సమయం కోసం వేచి ఉన్నాను. ఈ నాటికి... ఇన్నాళ్ళకు నన్ను కనికరించావు విక్రం."

"నా మీద కోపమా?" అడిగాడు విక్రం.

"ఊహూ" అంటూ విక్రమ్‌ని మరింత హత్తుకుంది మంజుల.

మంజుల పాలరాతి బొమ్మలాంటి నగ్న దేహాన్ని చేతుల్తో స్పృశిస్తూ అందాన్ని ఆస్వాదిస్తూ తమకంతో ఊగిపోతున్నాడు విక్రం.

"నీ అందాన్ని మొదటిసారి చూస్తున్నాను మంజూ. చాలా అందంగా ఉన్నావ్. పై అందాల కంటే లోపలి అందాలే బాగున్నాయి" అంటూ మంజుల సన్నటి నడుమును పిడికిట్లో బంధించాడు విక్రమ్.

మత్తుగా నవ్వింది మంజుల

బలిష్టమైన మంజుల తొడల్ని నిమురుతూ, స్తనాలను నాలుకతో స్పర్శిస్తూ మంజుల దేహంపై తన ఆధిపత్యాన్ని చూపించాడు విక్రమ్.

"విక్రమ్!"

"ఊ."

"ఎక్కడికి వెళుతున్నావ్?"

"అందాలలోయ అంచులకు!"

"ఇటురా! విక్రమ్!"

"ఎటు?"

"కొండలు దాటి, లోయలు దాటి, ఈ గుహలోకి వచ్చేయ్!"

"అదెక్కడుంది?"

"ఇటురా. చూపెడతా!" అంటూ విక్రమ్‌ను తన మీదికి లాక్కొని రెండు కాళ్ళూ విక్రమ్ నడుమును చుట్టి తనలోకి అతణ్ణి లాక్కొంది.

విక్రమ్ శరీరమంతా వేడితో కాలిపోతోంది. సెగలు రగులుతున్నాయి. విపరీతమైన టెన్షన్ పెరిగింది.

ఎక్కడికో వెళ్ళిపోవాలి. దేన్నో చేరుకోవాలి. ఎక్కడో సుఖాన్ని అందించాలి. విక్రమ్ పరుగందుకున్నాడు. వేగం పెంచాడు. సుఖ సముద్రపు అవతలి అంచులకు చేరుకున్నాడు. అలసిపోయి ఒడ్డు పడిపోయాడు.

మంజుల మధురమైన బాధను భరిస్తూ, అందులో తపిస్తూ విక్రమ్‌ను వాటేసుకుని సాగిపోయిన నరాలను కుదించుకుంటోంది. విచిత్రమైన అనుభూతిని పొంది క్రమంగా స్వర్గపు అంచులకు చేరి తిరిగి వచ్చింది.

గదిలో రెండు దేహాలు అలసిపోయి ఒకదాన్నొకటి మల్లెతీగల్లా అల్లుకుపోయాయి. ఆ స్థితి మన ప్రపంచపు పరిధిలో లేదు.

వంటలు పూర్తి చేసిన వాళ్ళు, చెమటలు కారుతుండగా స్నానాల కోసమై సరస్సులోకి పరుగుతీశారు. అందాకా సరస్సులో శరీరాలకు వ్యాయామం కల్పించిన వాళ్ళు శరీరాలను ఎండకు ఆరబెట్టుకుంటున్నారు. మాటలతో, నవ్వులతో సరస్సు ఒడ్డు పక్షుల అరుపులతో నిండినట్లుగా ఉంది.

రాతి కొండ దిగి వచ్చిన వాళ్ల ఆకలి కడుపులను తడుముతుండగా భోజనాలకోసం ఎదురు చూస్తున్నారు.

మంజుల, విక్రమ్ ఎవరికీ అనుమానం

రాకుండా అందరిలో కలిసిపోయారు.

రెండు గంటలకల్లా అందరి భోజనాలు పూర్తయ్యాయి.

విక్రమ్ పాటల కార్యక్రమం కోసం అందరూ ఎదురు చూస్తున్నారు. ఒక గొప్ప ఆనందాన్ని, అనుభూతిని చవి చూసిన విక్రం చాలా హుశారుగా ఉన్నాడు.

విక్రమ్ పాడడం కోసం ఒక చిన్న పాటి స్టేజి లాంటిది ఏర్పాటు చేశారు.

"డియర్ ఫ్రెండ్స్. మిమ్మల్ని నా పాటలతో ఆనందపరచాలని అనుకుంటున్నాను. దయ చేసి నాతో సహకరించండి." విక్రమ్ అలా అనగానే "సహకరిస్తాం" అంటూ అందరూ ఏకకంఠంతో అరిచారు.

"నిను చూడక నేనుండలేను... అన్న పాట ప్రారంభించగానే విద్యార్థులంతా ఒక్కసారిగా కీకలు వేశారు.

విక్రం పాడటం ఆపేసి,

"మీకు ఈ పాట వినడం ఇష్టం లేనట్లుంది" అన్నాడు.

"కాదు... కాదు... చాలా ఇష్టం... పాడండి!" అంటూ మగవాళ్ళంతా అరవడంతో విక్రమ్ నవ్వుతూ మంజులను చూశాడు.

మంజుల పాడమన్నట్లు కనుసైగ చేసింది.

మరింత హుశారుగా విక్రమ్ పాట అందుకున్నాడు. విద్యార్థులంతా తన్మయ త్వంలో మునిగిపోయారు. మరో పాట... మరో పాట... అలా రెండు గంటలు సాగిపోయింది ఆ కార్యక్రమం. విక్రం కంఠం ఏ పాటకు తగ్గట్లు అలా మారిపోతూ అందర్నీ అలరింపజేసింది.

ఆ కార్యక్రం పూర్తయ్యాక మంజుల విక్రమ్‌ను అభినందించింది.

సాయంత్రం అయిదు గంటలకు విద్యార్థులతో నిండిన టూరిస్టు బరువుగా కదిలింది బావని కుంట నుండి.

'రానని మొండికేసి ఉంటే...' అమ్మో! అంతటి అద్భుత అనుభవం ఎక్కడ లభించేది? కాని ఒక్కటి మాత్రం విక్రమ్‌కు అర్థం కాలేదు. మంజుల ఎందుకంతగా తన మీద దృష్టి నిలిపింది?

అదే విషయాన్ని అడుగుతూ మంజులకు సుదీర్ఘమైన ఉత్తరం రాయడం ప్రారంభించాడు. ఒక గంట తర్వాత ఉత్తరం రాయడం ముగించి.

"ఏది ఏమైతేనేం అనుకోని ఈ పిక్నిక్ జీవితంలో ఎన్నటికీ మరిచిపోలేని ఒక కన్నె అనుభవాన్ని మిగిల్చింది!" అనుకున్నాడు విక్రం. ●

# కాలేజీ జ్ఞాపకాలు

నిర్వహణ: యన్. రాంచందర్ రావు



## "క్లాస్ రూం"

అవి మేము, అన్న యూనివర్శిటీలో ఇంజనీరింగ్ సెకండ్ ఇయర్‌లో చేరినరోజులు. కొత్తగా ఒక లెక్చరర్ జాయిన్ అయ్యారు. ఆయన చాలా లావుగా ఉండేవారు. అతని పేరు వేదనాయగం. మాతో ఆయన చాల స్ట్రిక్ట్‌గా ఉండేవారు. మేము అతనికి ముద్దుగా వేగు అని పేరుపెట్టాము.

ఒకరోజు అతను నన్ను క్లాస్‌రూమ్‌లో లేపి 'వాటీజ్ కాల్డ్ ఎలక్ట్రాలసిస్' అనే ప్రశ్నవేశారు. నాకు జ్ఞాపకము రాలేదు. నా పక్క ఉన్న మా ఫ్రెండ్ మొఖము చూశాను. వెంటనే అతడు (ఎలక్ట్రాలసిస్ ఈజ్ ఈక్వల్ టు వేదు) అని చెప్పమన్నాడు. నేను వెంటనే కంగారులో అలాగే చెప్పేశాను. అంతే వెంటనే అందరితోపాటు ఆయన కూడ బిగ్గరగా నవ్వేశాడు. ఇప్పటికి అతనిని మేము చూస్తే నవ్వేస్తూ ఉంటాము.

— వి. చంద్రశేఖర్, గంగన్నపల్లి,



కాలేజీ రోజు..లో

అది నేను కావలి జవహర్ భారతి కాలేజీలో బి.ఏ. చదివే రోజులు. మా కాలేజీలో రాధిక అనే అమ్మాయి ఉండేది. లేడీస్ అందరిలో చాలా మంచి అందగత్తె. ఆమె ఎవరితో ఎక్కువగా మాట్లాడేది కాదు. చాలా డీసెంట్‌గా ఉంటుంది.

ఒకరోజు నేను నా స్నేహితులు కలిసి ఆమెను బ్యాడ్‌గా బిహేవ్ చేసాం. అప్పుడు ఆమె కళ్ళ నుండి కన్నీళ్ళు జల, జలా రాలాయి. వెంటనే కాలేజీ నుండి వెళ్ళిపోయింది. ఆ రోజు ఆమెను బాధ పెట్టినందుకు నాకు ఆమె మీద జాలి వేసినది. నాకు ఆ రోజు నాకు నిద్రపట్టలేదు. తర్వాత రోజు ఆమెను క్షమాపణ కోరాలని నిశ్చయించుకొన్నాను. కాని ఆమె రెండు రోజుల వరకు కాలేజీకి రాలేదు. తిరిగి మర్నాడు ఉదయం కాలేజీకి వచ్చింది. నా మీద చాలా కోపంగా వుంటుంది అనుకున్నాను. అయితే ధైర్యం చేసి ఆమె వద్దకు మెల్లగా వెళ్ళాను.

చూడు రాధిక నిన్న జరిగిన దానికి నేను చాలా బాధపడ్డాను. నన్ను క్షమించు అన్నాను. నీవు రెండు రోజులుగా కాలేజీకి రానందుకు నీవు ఎంత బాధ పడ్డావో నాకు తెలుసు దయచేసి నన్ను క్షమించు అన్నాను.

అప్పుడు ఆమె నాతో ఆ ఆరోగ్యం బాగా లేదు. అందువలన కాలేజీకి రాలేకపోయాను. ఆ రోజు జరిగిన సంఘటన పూర్తిగా మరచిపోయాను అన్నది. ఏమైనా ఆ రోజు నుంచి నేను రాధిక మంచి స్నేహితులుగా మారాం.

ఇప్పుడు ఆమె ఒక పాపకు తల్లి ఆమె భర్త అభినయ్ నాకు మంచి స్నేహితుడు. ఇప్పటికి అభినయ్ కలిసినప్పుడు కాలేజీ సంఘటనలు గుర్తు తెచ్చుకొని నవ్వుకుంటాం.

— యస్. మునీర్ బాష, కేరాఫ్ ఉమర్ వాచ్ కంపెనీ, పామూరు బస్టాండ్, కందుకూరు, ప్రకాశం జిల్లా.